

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

బుధవారం 11 జూన్ 2025 పేజీలు 8


## మిడ్జిల్ ఇసుక మాఫియాపై.. సీఎం రేవంత్‌కు ఫిర్యాదు

- టిజిఎండిసి అనుమతుల పేరిట... అక్రమ దందా
- పట్టించుకోని పోలీస్, రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు
- ఇసుక మాఫియాని అరికట్టాలని వినతి
- ప్రభుత్వ భూమిని ఇసుక మాఫియాకు.... ధారదత్తం
- ఇసుక అక్రమ రవాణాను... అడ్డుకుంటాం
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామ శివార్లో గల దుందుభి వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. మంగళవారం నేనుసైతం స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు, మూడు నెలలుగా టీజిఎండిసి అనుమతుల పేరిట నిబంధనల విరుద్ధంగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా టిజిఎండిసి పీఓ, రెవిన్యూ, పోలీసులు, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకో వడంలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా పట్టపగలు, రాత్రి అని తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల్లో సైతం మోతాదుకు మించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అధికారులు ఆ ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయని ఆయన విమర్శించారు. ఈ విషయమై మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయతో పాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ప్రవీణ్ తెలిపారు.



**ఇసుక అక్రమ రవాణాను....అడ్డుకుంటాం**

మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామ శివార్లో గల దుందుభి వాగు నుండి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక మాఫియా మళ్లీ, మళ్ళీ రెచ్చిపోతున్న.... అడ్డుకోవాల్సిన పోలీస్, మైనింగ్, రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా, తాపీగా చోద్యం చూస్తున్నారని, ఇసుక మాఫియాకు మిడ్జిల్ తహసిల్దార్ పులి రాజుతో పాటు కొందరు స్థానిక అధికారులు కొమ్ముకాస్తున్నారని దిడ్డి ప్రవీణ్ విమర్శించారు. మిడ్జిల్ ఇసుక మాఫియాను అడ్డుకుంటామని, ఇసుక మాఫియాపై వాల్టా చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్. :** ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు నేస్తం 57వ ఎపిసోడ్ లో రైతులు సేంద్రీయ ఎరువులు ఏ విధంగా తయారు చేసుకోవచ్చు, సేంద్రియ ఎరువును ఏవిధంగా ఉపయోగించాలి వాటి వల్ల రైతులకు కలగే లాభాలు ఏంటి అనేది వ్యవసాయ

మిగతా 2లో

## నేడు అంగన్వాడి కేంద్రాల పున: ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** నేడు జరిగే అంగన్వాడి కేంద్రాల పున: ప్రారంభం పండగ వాతావరణంలో జరపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 10 నుంచి 17 వరకు నిర్వహించనున్న అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం పై సిడిపిఓలు, సూపర్వైజర్ల తో నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలను తప్పకుండా పాటిస్తూ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, గ్రామ పెద్దలు, %ాని+% మహిళలను పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాల్సిం దిగా ఆదేశించారు ఈ సందర్భంగా "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మహిళా ,శిశు,సంక్షేమ, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి
- ప్రతినెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి.
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**గద్వాల మేజర్‌న్యూస్:** ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో దళితలపై అణిచివేత, అసమానత్వం,అట్రాసిటీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కమిషన్ నిరంతరం పనిచేస్తోందని ఛైర్మన్ వెల్లడించారు. జిల్లాలో పెండింగ్ గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు గ్లాస్ ల పద్దతి, కుల వివక్ష ఉన్నందున విచారం వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. అందుకు ఎస్ఐలు, తహసీల్దార్లు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు ప్రత్యేకంగా రాయపురం గ్రామంలో వివక్ష ఎక్కువగా ఉన్నందున ఆర్డీఓ,డీఎస్పీ లు చొరవ చూపి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం,రాజీవ్ యువ వికాసం పథకాలలో ఎస్సీ,ఎస్టీ కోటా పూర్తి స్థాయిలో ఖచ్చితంగా అమలు పరచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మిగతా 2లో




## జమ్ములమ్మ గుడిని సందర్శించిన మంత్రి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ బాగంగా గూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని రాజ్యాంగం విశిష్టత దాని ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు అనంతరం గూడెం గ్రామంలో నిర్వహించిన జమ్ములమ్మ పండుగ సందర్భంగా మంత్రి జమ్ములమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజల కొరిక మేరకు అమ్మవారి ఆలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధుల మంజూరు చెపిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఈవ్వడమైనది దీనికి ప్రతి స్పందనగా మంత్రికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, కొత్త కళ్యాణ్ కుమార్, చిదంబర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చక్రవర్తి, క్యాతూరి రాముడు, పెద్ద నరసింహ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం సభ్యులు



**గద్వాల మేజర్ న్యూస్:** నూతనంగా ఎన్నికైన గద్వాల పట్టణ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు, గద్వాల పట్టణ కల్లు గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పచ్చర్ల శ్రీధర్ గౌడ్, సభ్యులు వీరన్న గౌడ్, గోవర్ధన్ గౌడ్, రఘురాజ్ గౌడ్, కొంకల సీతారాములు గౌడ్, ఎస్ వి ఎం శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ దేవమ్మా, రాఘవేంద్ర గౌడ్, సీతారాముల గౌడ్, ఎల్లా గౌడ్, ఎల్ఐసి శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, గిడ్డయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కడం హర్షణీయం





**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ కేబినెట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి లభించడంపై మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్ హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తు ప్రజాసేవకు గుర్తింపుగా ఎమ్మెల్యే కు పదవి రావడం గర్వకారణమన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే ఆపై రాష్ట్ర మంత్రిగా పదవి దక్కడం ఓ వరం అని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచార సభ నిర్వహించిన సందర్భంగా ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిని చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చోటును కల్పించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి కి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు, సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,బట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మక్తల్ కు విచ్చేసిన మంత్రి శ్రీహరి అన్నకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని , మాట తప్పని సీఎంగా చరిత్రపుటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచారని వారు కొనియాడారు.

## రేపు జిల్లాలో తెలంగాణ ఎస్.సి.,ఎస్.టి కమిషన్ పర్యటన

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ ఎస్.సి.,ఎస్.టి.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు రేపు జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. నేడు మహబూబ్‌నగర్‌కు చేరుకుని రాత్రి బస చేస్తారని అన్నారు. తెలంగాణ ఎస్.సి.,ఎస్.టి.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్ర%శీ% నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ,జిల్లా శంకర్, రేనికుంట్ల ప్రవీణ్ లు జూన్ 12 న కలెక్టర్ కార్యాలయం లో ఉదయం 10.30 గంటలకు భూ, అత్యాచార సమస్యలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. లంచ్ అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు డి.సి.సి బ్యాంక్ సమీక్ష నిర్వహించి, సాయంత్రం 4.30 గంటలకు పోలేపల్లి సెజ్ ను సందర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్



**దరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దపాడు గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతా వరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్లి లు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు.బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద మరియు బాలల పరిరక్షణ కమిటీ మీద ఉందని అన్నారు .బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, ఉప్పేర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ జ్ఞాని, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, స్కూల్ హెడ్ మాస్టర్ హరి బాబు, హెల్త్ వర్కర్ శిరీష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు .

## నేషనల్ స్థాయి సందరాళ్ళ పోటీలను ప్రారంభించిన గొంగళ్ళ రంజిత్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం నందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ స్థాయి సందరాళ్ళ పోటీలను జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు తో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వెంకట్రాములు, రంగస్వామి, జమ్మన్న, గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కార్తీక్,మల్దకల్,గట్టు,ధరూర్ మండలాల అధ్యక్షులు విష్ణు, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, ఆయా మండల మరియు ఆయా గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సత్వర చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎథనాల్ ఫ్యాక్టరీ ఘటనపై నివేదికను కమిషన్‌కు సమర్పించాలని, ఎవరికీ అన్యాయం జరగకూడదని ఆదేశించారు. ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాల లో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, కులాంతర వివాహాలు, అంబేద్కర్ విద్యా తదితర పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డి.వి.యం.సి)వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, నష్టపరిహారం చెల్లింపులు, రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు వంటి జిల్లా ప్రొఫైల్‌ను కలెక్టర్ వివరించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు 85 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కులాంతర వివాహాల క్రింద మొత్తం 59 దరఖాస్తులు అందగా,6 జంటలకు రూ.15 లక్షల ప్రోత్సాహకాన్ని అందించామని తెలిపారు. జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ సెప్టెంబరు 2023 నుండి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 62 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా,వాటిలో 19 కేసులు విచారణలో ఉన్నాయని,మిగతా కేసులకు చార్జ్‌షీట్ వేసినట్లు తెలిపారు.ఈ కేసుల్లో ఒకటిలో నిందితులకు శిక్ష విధించబడినట్టు పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో 32 కేసులకు సంబంధించి రూ.38.75 లక్షల నష్టపరిహారం బాధితులకు చెల్లించినట్లు తెలిపారు. విచారణలో ఉన్న కేసులన్నింటిపై నెలలోపే పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు. జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, నీలా దేవి, రాంబాబునాయక్ ,రెణికుంట్ల ప్రవీణ్, ఆర్డిఓ అలివేలు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రమేష్‌బాబు, డిఎస్పీ మొగలయ్య,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అదేవిధంగా వివిధ రకాల పంటల సాగు, మెళుకువలు, రైతుల సందేహాలను విని నివృత్తి చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికకు వచ్చి సద్వినియోగం చేసుకొని పంటల సాగు పై అవగాహన పొందాలని సూచించారు. రైతువేదికల్లో నిర్వహించే రైతునేస్తం కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు వ్యవసాయశాఖ అధికారులుతగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అందువల్ల రైతులు దొడ్డు రకం వడ్లు కాకుండా సన్న రకం వడ్లు మాత్రమే పండించాలని సూచించారు. అంతకు ముందు కంచిరావు పల్లి గ్రామంలోని మహేశ్వర ట్రేడర్స్ విత్తనాల షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. ట్రేడర్ లైసెన్స్ కాపీ, స్టాక్ రిజిస్టరు పరిశీలించారు. స్టాక్ లో ఉన్న విత్తనాలను పరిశీలించి రైతులకు ఎంత ధరకు అమ్ముతున్నారని ప్రశ్నించారు. ఎరువులనిల్వలను సైతం పరిశీలించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవని సీడ్స్ వరి విత్తనాలు 30 కిలోల బ్యాగు ఉంటుందని, బ్యాగుకు రూ. 1200 చొప్పున అంటే కిలో రూ. 40 చొప్పున అమ్ముతున్నట్లు ట్రేడర్ వివరించారు. అనంతరం షాకాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఎప్పుడూ నిర్వహించనున్నా రో ముందే ప్రజలకు సమాచారం ఇవ్వడం, గ్రామంలో టామ్ టామ్ చేయించడం జరుగుతుందని అందువల్ల భూ సమస్యలు ఉన్న రైతులు వేరే ప్రాంతాల్లో ఉన్నా బంధువులు వారికి ఫోన్. చేసి పిలిపించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. భూసమస్యలు ఏమున్నా నిర్ణిత నమూనా దరఖాస్తులోనే ఇవ్వాలని, రైతులకు కాకుంటే ఫారం నింపేందుకు రెవెన్యూ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా అర్థం చేసుకొని అవసరమైన వాటికి సదస్సులోనే అందరిముందు పంచనామ చేసి నోటీసులు జారి చేశాక నెల రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. మరికొన్ని అక్కడే పరిష్కారం అవుతాయ న్నారు. అందువల్ల ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డిఓ సుబ్రమణ్యం, డి. టి నందకిశోర్, ఆర్.ఐ. రాఘవేంద్ర, మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి గజ మాలతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర మంగళవారం రోజున తెలంగాణా రాష్ట్ర మంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలి సారిగా నారాయణ పేట నియోజక వర్గ మరికల్ మండల కేంద్రమునకు వచ్చేసినటువంటి మంత్రి వర్యులు డా,: వాకిటి శ్రీహరికి గజమాలతో స్వాగతం పలికిన నారాయణ పేట నియోజక వర్గ శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

# నక్సలైట్లు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలి

## - మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యం

## - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘున మౌని బంగారు బాబు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మావోయిస్టులు ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలో కలవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగనమౌని బంగారు బాబు పిలుపునిచ్చారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తా దగ్గర నక్సలైట్ల తీరును వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘున మౌని బంగారు బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో హింస ద్వారా దేనిని సాధించలేరని ఇప్పటివరకు మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యమని అన్నారు. ఈరోజు మన భారతదేశానికి స్వాతంత్ర్యం అహింస మార్గంలో వచ్చిందని, మొన్నటికి మొన్న తెలంగాణ ఉద్యమం కూడా అహింస మార్గంలోనే ప్రజాస్వామ్యబద్ధంగా సాధించుకున్న విషయం అందరికీ తెలిసిన విషయమే, మన రాష్ట్రంలోని కొంతమంది మేధావులు రూపంలో చలామణి అవుతున్న అర్బన్ నక్సలైట్లు యూనివర్సిటీలో చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థుల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారికి లేనిపోని మాటలు చెబుతూ అడవులలోకి వెళ్లేటట్టు ప్రోత్సహిస్తున్నారు. మావోయిజం మంచిదని చెప్పే ఈ మేధావులు మరి వారి పిల్లల్ని అడవులలోకి పంపించకుండా అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకి పంపించి చనిపోయిన



నక్సలైట్ల శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయం ఈ అర్బన్ నక్సలైట్లు చేయడం దౌర్భాగ్యమైనటువంటిదని ఎద్దేవా చేశారు. మావోయిస్టులు శాంతి చర్చలు జరపాలనే డిమాండ్ కమిటీ తుపాకులు వదిలేసి ప్రభుత్వానికి తొంగిపోయి, ఒక పార్టీని ఏర్పాటు చేసుకొని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తీసుకోవాల్సిందిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేలో భారత్ జిల్లా కన్వీనర్ రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రసాద్ కుమార్, కాలేజ్ ప్రెసిడెంట్ శివ, వెంకటేష్, మల్లేష్, శివ, ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు పకడ్బందీ చర్యలు

## - గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ఇందిర సౌర గిరి జల వికాసం

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలిసి ఇందిర సౌర గిరి జల వికాసం పథకం పై సమావేశం పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టేదారు లను మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి, బోరు బావులు నిర్మించి, సోలార్ సిస్టం ద్వారా మోటార్స్ వినియోగంలోకి తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు యొక్క సమగ్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ప్రభుత్వ సూచనలు ప్రకారం సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, విద్యుత్, రెడ్కో, ఐటీడీఏ, రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి వారి అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించి జూన్ 16 తేదీ లోగా జిల్లా స్థాయి కమిటీకి సమర్పించాలని అన్నారు మండల కమిటీ అధికారులు ఎం.పి.డి. ఓ ల ద్వారా క్షేత్ర స్థాయిలో రైతులకు ఈ పథకం ఆవశ్యకతల గురించి వివరించాలన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం భూములను కలిగి ఉన్న గిరిజన రైతుల భూమి ఉత్పాదకత, సమగ్ర భూమి అభివృద్ధి,,ఉద్యాన,వ్యవసాయ పంటల ప్రణాళిక,సౌర పంపు సెట్ ఆధారిత నీటి పారుదల ,జీవనోపాధి చర్యలకు సంబంధించి యూనిట్ ఖర్చు 6 లక్షల వరకు సబ్సిడీ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోజి ప్రభుత్వ జీవో ప్రకారం జిల్లాలో 72 మంది గిరిజనులకు 116 లక్ష్యం గా పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో గండీడ్, మహమ్మదాబాద్, హన్వాడ, నవాబ్ పేట, మూసా పేట మండలంలలో ఆర్. ఓ. ఎఫ్.ఆర్ భూమి కలిగిన గిరిజన రైతులను గుర్తించినట్లు తెలిపారు. మండల కమిటీ ప్రతి పాదనలు తర్వాత జిల్లా స్థాయి అమలు,కొనుగోలు కమిటీ లో చర్చించి జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జడ్పీ సి.ఈ.ఓ వెంకట రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్,ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్,మిషన్ భగీరథ ఈ.ఈ పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మమాట అంగన్వాడీ బాట చిన్నారులకు వరం

## - ఈనెల 17 వరకు రోజు వారి కార్యక్రమాలు నిర్వహణ - ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ

**లింగాల, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం చిన్నారులకు వరం వంటిదని మండల ఐసిడియస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. మంగళవారం ధారారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రాన్ని అలంకరించి తల్లిదండ్రులు, చిన్నారులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాలలైన అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి చిన్నారుల ప్రవేశాలు పెంచేందుకు ఈనెల 17 వరకు రోజూ చిన్నారులను ఆకర్షించేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మూడేళ్లు దాటిన చిన్నారులతో తల్లిదండ్రులు సెల్ఫీ తీసుకుని సమీప అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఏఎన్ఎంఎస్సీ (అంగన్వాడీ లెవల్ మానిటరింగ్ సపోర్ట్ కమిటీ) సభ్యులు, వీవో, మహిళా సంఘాల సభ్యులతో ఎన్నికైన వారితో సమావేశాలు చేపట్టి అంగన్వాడీల పటిష్ఠత కు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా కార్యకర్తలు, సహాయకులు స్వచ్ అంగన్వాడీ కార్యక్రమాలను చేపడతామన్నారు. మదర్ కమిటీ, మహిళా స్వయం సహాయక సంఘాలతో కలిసి ప్రతి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అంగన్వాడీ కేంద్రాల సేవలను వివరిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రంలో రోజు వారి కార్యక్రమాలను వెల్లడించారు. 11న మూడేళ్లు దాటిన పిల్లలను గుర్తించి వారి ఇళ్లను సందర్శించి అంగన్వాడీ కేంద్రాల్లో



వారి పేర్లను నమోదు చేస్తామన్నారు. గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి పూర్వప్రాథమిక విద్య పూర్తిచేసిన వారికి ధ్రువపత్రాలు అందిస్తామన్నారు. 5 ఏళ్లు పైబడిన చిన్నారులను పాఠశాలలో చేర్పిస్తామన్నారు. 12, 13, 16 తేదీల్లో పోషణ వాటిక, కిచెన్ గార్డెన్ అభివృద్ధి, లబ్ధిదారులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తామన్నారు. 17న సామూహిక అక్షరభ్యాసం చేయించనున్నట్లు తెలిపారు. అంగన్వాడీల కేంద్రాలలోపూర్వ ప్రాథమిక విద్య ప్రాధాన్యం వివరించి చిన్నారుల ప్రవేశాలు పెంచడానికి చర్యలు చెపట్టామని తెలిపారు. అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయా కూలీలకు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



**మద్దూర్: మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము ఆరు గ్యారంటీలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా సంవస్సరానికి 12,000 రూపాయలు, ఇవ్వాలి, ఇల్లు లేని కూలీలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కార్మిక సంఘం మండల అధ్యక్షులు అంబటి నర్సిములు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిదినాలు కుటుంబానికి 200 రోజులు కల్పించాలని, ప్రతి కూలీలకు కొలతలతో సంబంధము లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. కూలీల వలస నివారణ చర్యలు చేపట్టాలని. ఈరోజు అఖిల భారత ప్రగతి శీలా కార్మిక సంఘం ఆధ్వర్యములో మద్దూర్ తాసిల్దార్ మహేష్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కారిక్రములో వెంకటప్ప, వై.అంజి, కె.అంజి, యన్. వెంకటప్ప, టి. అంజి, కనకప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ ఆంజనేయులు



**కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఉదయం కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు కూడా పాఠ్యపుస్తకాలను అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన విద్యా సంవత్సరం నుండే అన్ని సబ్జెక్టులలో నిష్ణాతులుగా తయారు కావాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలతో పాటు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు 100% హాజరు కలిగి ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, వేణుగోపాల్, దేవేంద్రప్ప, వెంకట్రాములు, వెంకట్ రెడ్డి, నగేష్, వరలక్ష్మి, పీడీ కతలప్ప, ఆఫీస్ సబార్డినేట్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను పరిశీలించిన ఎంపీడీఓ రహ్మతుద్దీన్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వర్కూరు గ్రామంలో నర్సరీ లోని మొక్కలను ఎంపీడీవో రహ్మతుద్దీన్ శుక్రవారం పరిశీలించారు. బైరంపల్లి గ్రామం లో ఇంద్రరమ్మ ఇండ్లు వెరిఫికేషన్ చేశారు. పంచాయతీ కార్యదర్శిలకు , ఫీల్డ్ అసిస్టెంట్లకు ఈ సంవత్సరం వన మహోత్సవం లో చెట్లు నాటడానికి అనుకూ లమైన స్థలాలు చూడమని అలాగే నర్సరీలో కలుపు తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్యను కలిసిన బీసీ సంఘం నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్, కృష్ణయ్య ను హైదరాబాదులో ఆయన నివాసంలో మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకిన మోని పెద్దయ్య యాదవ్, కల్వకుర్తి బీసీ సంఘం తాలుకా అధ్యక్షుడు అంజి యాదవ్, నాయకులు సురేందర్ గౌడ్, వెంకట స్వామి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు, బీసీ సమస్యల పైన పెద్దయ్య యాదవ్ తో సుదీర్ఘంగా చర్చించారు, క్షేత్రస్థాయిలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సూచించారు, గ్రామస్థాయి నుంచి ఉద్యమం ఉధృతం చేసి స్థానిక సంస్థలకు బీసీల సత్తా చాటాలని సూచించారు,బ ఆయన వెంట బీసి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
11 జూన్ 2025

## మంత్రి వాకిటి శ్రీహరికి ఘనస్వాగతం



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ నియోజక వర్గ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళ వారం మొదటి సారిగా తన నియోజక వర్గం అయిన మక్తల్ కి వెళ్తున్న మంత్రి వాకాటి శ్రీహరికి జడ్చర్ల పట్టణంలోని జాతీయ రహదారి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంత్రికి శాలువ వేసి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కమ్యూనిటీ కి చెందిన మిత్రుడు వాకాటి శ్రీహరికి మంత్రి పదవి రావాలని అందుకు ఆయన అర్హుడని మొదటిసారిగా కోరుకున్న వ్యక్తి తానేనని అన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మద్దిమడుగులో ప్రత్యేక పూజలు చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**పదర, మేజర్ న్యూస్.** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకంటే ముందు ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్, అర్చకులు, ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శ్రీనివాస్ గౌడ్ ను శాలువతో సన్మానించారు, శ్రీనివాస్ గౌడ్ జన్మదిన సందర్భంగా బీసీ విద్యార్థి జిల్లా సంఘం ఆధ్వర్యంలో పదర మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, గోలి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రేణు, శేఖర్, జగపతి రాజు, అయోధ్య, అజయ్, నిరంజన్, బిక్షపతి, సురేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పుంతల మండలంలో మామిళ్ళపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ పథకం కింద ఇండ్లకు గ్రామ నాయకుల తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల ఇంటి కల నెర వేరుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు.ఈ భూమి పూజ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ వెంకటేష్ సాగర్, పంచాయతి కార్యదర్శి పవన్ కుమార్ ,మాజీ ఉపసర్పంచ్ ముకురాల మోహన్ గౌడ్, మామిళ్ళపల్లి దేవస్థానం డైరెక్టర్ చలమల గణేష్ గౌడ్ ,అర్జున్ రావు ,పానం సైదులు ,సామా వెంకటేష్, జర్పుడు సుదర్శన్ ,బంగారయ్య , ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు : తాహసిల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట, ఎల్లికట్ట గ్రామాలలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు, భూభారతి రెవెన్యూ సదస్సులో రఘుపతి పేట నుండి 25 దరఖాస్తులు, ఎల్లికట్ట నుండి 16 దరఖాస్తులు రైతుల నుండి వచ్చాయని తాహసిల్దార్ వెల్లడించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## జాతీయలోక్ అదాలత్ గోడ పత్రిక ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలోజిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ నెల14 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సంబంధించిన గోడ పత్రికను మంగళవారం ఆవిష్కరించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీడి రమాకాంత్ హాజరై పోస్టర్ ను ఆవిష్కరించారు తదనంతరం మాట్లాడుతూ ఈ నెల 14, 2025 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు రాజీమార్గమే రాజమార్గం అన్నారు ఈలోక్ అదాలత్‌లో రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు మరియు కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు, చిట్ ఫండ్ ,టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు, ఫ్రీ లిటిగేషన్ కేసులుగా మరియు పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా పరిష్కరిం చుకోవచ్చు అన్నారు శ్రీమతి నసీం సుల్తానా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది సమయాన్ని ,డబ్బు ను ఆదా చేసుకోవచ్చని అన్నారు నాగర్కర్నూల్ జిల్లాలోని అన్ని కోర్టుల ప్రాంగణాలలో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలు సంతోషంగా ఉంటాయి అన్నారు కావున కక్షిదారులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం పరచుకోగలరు అని అన్నారు

## రైతు భరోసా డబ్బులు ఎకరాకు 7500 వేయాలి డిమాండ్ చేస్తూ సిపిఐ ధర్నా



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** రైతు భరోసా డబ్బులు ఎకరాకు 7500 వేయాలంటూ సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న జూనియర్ అసిస్టెంట్ శంకరయ్య, ఆంజనేయులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి కార్యదర్శి పి. గోపాల్ తాలూకా నాయకులు ఎస్. మల్లేష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందల అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే రైతులకు ఎకరాకు 7500 రూపాయలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా రైతు భరోసా డబ్బులు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత యాసంగి సీజన్లో 50 లక్షల మంది రైతులకు నాలుగు ఎకరాల లోపు ఉన్నవారికి 4366 కోట్లు రైతుల ఖాతాలలో వేసి చేతులు దులుపుకున్నారని,ప్రస్తుతము ఖరీఫ్ సీజను స్టార్ట్ అయ్యి 15 రోజులు కావస్తున్న రైతులందరూ పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం వైపు చూస్తున్నారని అన్నారు. ప్రస్తుతము 7320 కోట్లు అవసరం ఉన్నాయని, వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన పేదలందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులుడి.బాలచంద్రయ్య, గౌరయ్య, ఎన్.తిరుపతమ్మ, రైతులు పెంటయ్య, వెన్నెల ఆనందు, ధర్మశీల, జంగయ్య, డి.లింగం, బక్కయ్య, శాంతమ్మ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆంజనేయస్వామి, బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవ వేడుకలు



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని పద్మన్న పల్లి గ్రామంలో బోనమెత్తిన మహిళలు పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి బోనాల పండగను అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. ఆంజనేయ స్వామి, శివుడు, వినాయకుడి దేవుళ్ళ విగ్రహాలతో పాటు బొడ్రాయి ప్రతిష్టాపన మూడవ వార్షికోత్సవ వేడుకలు బోనాల ఉత్సవాలతో ఘనంగా ముగిసాయి. ఈ వేడుకలకు బంధుమిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామంలో మహిళలు, యువతులు అందంగా అలంకరించిన బోనాల కుండలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా బొడ్రాయి వద్ద ప్రదర్శన చేసి పూజలు చేసుకున్న అనంతరం పోచమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జమటిక నాధులు, డప్పు చప్పుళ్ల నడుమ శక్తి పూజారి బైండ్ల చంద్ర కంటి గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శించిన ఆటపాటలు, సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు భక్తి గీతాల మధ్య ప్రధాన వీధుల గుండా సాగిన బోనాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని భక్తులు పోచమ్మ అమ్మవారిని వేడుకుంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవి సేవ్యా నాయక్, మాజీ ఉప సర్పంచ్ చిత్రసేనారెడ్డి, శంకర్, రాజు, వెంకట్ రామ్, రామ్ చందర్, రాములు ,డీలర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంట విత్తుకోవడానికి ముందు కచ్చితంగా విత్తన శుద్ధిని చేసుకోవాలి : డా.రామ్‌రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం పాలెం శాస్త్రవేత్తలు డా. రామ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వరి, వేరుశనగ,కంది, మినుము మరియు ఇతర పంటలలో మేలు జాతి రకాలను ఎంపిక చేసుకుని సాగు చేయాలన్నారు. పంట విత్తుకోవడానికి ముందు కచ్చితంగా విత్తన శుద్ధిని చేసుకోవాలన్నారు విత్తన శుద్ధి వల్ల రాబోవు కాలంలో వచ్చేటటువంటి తెగుళ్ళని మొదటి దశలోనే నివారించవచ్చు అన్నారు. పాలెం శాస్త్రవేత్త డా. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రైతు తన పొలంలోని మట్టిని సేకరించి భూసార పరీక్ష చేయించుకోవాలి దీని కనుగుణంగా ఎరువులు సూచించిన మోతాదును మించకుండా వాడాలి అని తెలిపారు. వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు, రసాయనిక ఎరువుల వాడకం, పురుగు మందుల పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంజరిగింది. వ్యవసాయ అధికారి కురుమయ్య మాట్లాడుతూ 1) యూరియా తక్కువ వాడటం 2) అవసరం మేరకు రసాయన ఎరువులు వాడటం 3) విత్తనాలు కొన్న రశీదులు భద్రపర్చుకోవడం 4) పంటలు మార్పిడి 5) చెట్లు పెంచి పర్యావరణ%శీ% ని సంరక్షణ చేయడం గురించి వివరించారు. వరి పంటను డ్రం సీడర్ పద్ధతిలో లేదా వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వల్ల రైతులకు ఎకరానికి 5 నుంచి 6 వేల ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. పెద్దగూడెం పశువైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో జీవాలకు నట్టల మందులను వేయించుకోవాలని రైతులను కోరడం జరిగింది. ఉద్యాన శాఖ అధికారి శివతేజ మాట్లాడుతూ ఆహార పంటలతో పాటు కాయగూరలు ఆకుకూరలు పండ్ల తోటలు మరియు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలని, అలాగే పందిరి కూరగాయలకు మరియు స్ప్రింక్లర్లకి సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకోవాలన రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రామిరెడ్డి,విజయలక్ష్మి ,వెటర్నరీ డా. రాజేష్ ఖన్నా, మండల వ్యవసాయ అధికారి కురుమయ్య, ఉద్యాన శాఖ అధికారి శివతేజ ఏఈఓ కవిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నందమూరి ఫ్యాన్స్ అన్నదానం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** సినీహీరో, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా జడ్చర్ల సత్యేశ్వర సేవా ఆశ్రమంలో జడ్చర్ల నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు జి.వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత విచ్చేసి నిర్వాహకులను అభినందించారు. కౌన్సిలర్ సుంకసారి రమేష్, వెంకటయ్య, కోనేటి నరసింహులు, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు వెంకటయ్య మేస్త్రి, వసుంధర శీను, పరమటయ్య, జగదీశ్వర్, వెంకటయ్య, శ్రీశైలం, శ్రీను, శివ, మధు పాల్గొన్నారు.

## పీహెచ్డీలో దివ్యశ్రీకు 300వ ర్యాంక్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పిహెచ్డి ప్రవేశాల కోసం ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలలో సత్తా చాటిన ఎంబీఏ విద్యార్థిని దివ్యశ్రీ. పీ యూ క్యాంపస్లో ఎంబీఏ పూర్తి చేసిన దివ్య శ్రీ ఓయూ నిర్వహించిన పీహెచ్డీటెస్ట్ ఫలితాలలో 300 ర్యాంకును సాధించింది. మంగళవారం వీసీ ఆచార్య జిఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు, విభాగపు అధ్యాపకులు విద్యార్థిని దివ్యశ్రీని అభినందించారు.

## పిజి సెమిస్టర్ ఫలితాలు విడుదల



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** పీజీ 3 వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను మంగళవారం పియు వీసీ వీసీ ఆచార్య శ్రీనివాస్ ,అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా చంద్రకిరణ్ ,పరీక్షల నియంత్రణ అధికారి డా కె.ప్రవీణ విడుదలచేశారు.పిజి 3 వ సెమిస్టర్ సెమిస్టర్, ఎంసీఏ ,ఎంబీఏ ఫలితాలను మంగళవారం వీసీ విడుదల చేశారు. 84.83% ఉత్తీర్ణత సాధించారని, ఫలితాలను అధికారిక వెబ్సైట్లో చూసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే త్వరలో రీ కౌంటింగ్ కి నోటిఫికేషన్ జారీ చేస్తామని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జామినేషన్స్ కోఆర్డినేటర్స్ డా అరుంధతి ,డా రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరికి మంత్రి పదవి

### - ఏఎంసి చైర్మన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవి ఇచ్చినందుకు, మంగళవారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి,కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి దక్కినందుకు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం,మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శివ కుమార్, వెంకటేష్, యువజన అధ్యక్షుడు నీలకంఠ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ల భూపాల్ రెడ్డి, ఖాజా, కొండల్, హమీద్ మహిక్, సురేష్, అంబాదాస్, బంక వెంకటయ్య, ఆనంద్, చిర్ప సత్యం, కొల్లి నర్సింలు, ఎరుకల రాము,బంక ఆంజనేయులు, రాజశేఖర్, నరేష్, గోపాల్, వెంకటేష్, నర్సింలు, మచ్చేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి ప్రతి పక్షాలకు కనబడుటలేదు

### - రాష్టంలో పార్టీలు మారిన అభివృద్ధిలో ఒరిగిందేమీ లేదు. - బిజెపి నేత మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చి బీఆర్ఎస్ 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ 18 నెలలు పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధిలో ఒరిగిందేమీ లేదని బిజెపి నేత మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా రాష్టంలో ప్రజలు బిఆర్ఎస్ కు అధికారం అప్పగించిన కుటుంబంలోని అల్లుడు కుమారుడు తాను ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గాలకు మాత్రమే నిధులను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని మిగిలిన నియోజకవర్గలను నిర్లక్ష్యం చేస్తే ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకునేందుకు వేల కోట్ల నిధులను మంజూరు చేసుకోవడం జరుగుతుందని ఆరోపించారు పాలకులు మారిన పార్టీలు మారిన సాధారణ ప్రజల ఆర్థిక పరిస్థితులు మాత్రం మారడం లేదని ఆరోపించారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 11 సంవత్సరాల లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పథకాలను తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని అందులో భాగంగానే రాష్టంలోని అన్ని జిల్లాలలో విస్తృతంగా సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్టంలో టిడిపి కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి రావడం జరిగిందని రాబోయే ప్రభుత్వం బిజెపి అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని గతంలో ఒకరు దక్షిణ తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తే ప్రస్తుతం ఉత్తర తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడేందుకు ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని త్రిబుల్ తలాక్ బిల్లు ఆస్తుల సవరణ చట్టం లాంటి బిల్లులను పారదర్శకంగా పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించడం జరుగుతుందని తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ మహిళాభ్యుదయానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయ రంగంలో కూడా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 119 నియోజకవర్గాలను సమాన దృష్టితో పరిగణలోకి తీసుకొని నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ ను నిర్వహించి పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అంతం చేయడం జరిగిందని తెలిపారు మేకింగ్ ఇండియా పేరుతో స్వయంగా ఆయుధాలను తయారు చేసుకోవడం వల్ల ఉగ్రవాదాన్ని అంతం చేయడం జరిగిందని అన్నారు అంత్యోదయ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఈ సమావేశంలో మాజీ బీసీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు మాజీ ఎంపీ పోతుగంటి రాములు నాయకులు సుబ్బారెడ్డి భరత్ నాగరాజు, రాజవర్ధన్ రెడ్డి జాకీర్ హుస్సేన్ నారాయణ చారి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కావలసిన యూనిఫామ్స్‌ను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్న ఓబులేషు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీఎం అధ్యక్షతన విద్యార్థులకు కావలసిన యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కావలసిన యూనిఫామ్స్‌ను మహిళా సమాఖ్య సభ్యులు విద్యార్థుల కొలతల ఆధారంగా విద్యార్థుల యూనిఫామ్స్ పై విద్యార్థుల పేర్లు ఉండే విధంగా కుట్టించి మండలంలోని 40 పాఠశాలల విద్యార్థులకు కావలసిన 2033 జతలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. దీంతో మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్యార్థులకు యూనిఫామ్స్ తో పాటు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు కావలసిన పాఠ్య నోటు పుస్తకాలు ప్రభుత్వ పరంగా విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యా యులతో పాటు అన్ని వసతులతో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు కడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మచారి ఎంఈఓ మురళీ మోహన చారి ఏపీఎం శ్రీనివాసులు ఏపీవో శివ శంకర్ గౌడ్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నర్మదా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యా సంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ శూన్యం

### - ప్రైవేటు విద్యాసంస్థల్లో 25% పేద విద్యార్థులకు (సీట్లు) ఉచిత అందించాలి

### - పివైఎల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. బీరెల్లి దానయ్య, హరీష్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యా సంవత్సరం పునర్ ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని అని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను, మరియు విద్యార్దులు విద్యార్దులు చదివే పుస్తకాల విషయం లొ తలకి మించిన బారాం గా అధిక పిజులు గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ప్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఊరి సర్కార్ బడిపై మమకారం విద్యార్థులకు ఉపయోగం

కృష్ణ మేజర్‌న్యూస్: విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుం టుంది. నేటి బాలలే రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్దేది పాఠశాలల్లోనే. అందుకే గుడికి చేసే ఉపకారం కంటే బడికి చేసే సాయం ఎక్కువ



అంటారు. మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ఏప్రిల్ నెలలో నిర్వహించిన చదువుల పండగ సందర్భంగా ఊరిసర్కార్ బడిలో చదువుతున్న విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు మంగళవారం సుమారు 250 మంది విద్యార్థులకు నీళ్ళు త్రాగుటకు ఉపయోగపడే వాటర్ బాటిల్ ల కోరకు కాద్రు తమ్ముప్ప రూ.25 వేలు, అదేవిధంగా (ఎస్ఏ బయోసైన్స్ టీచర్ ) రమేష్ గౌడ్ 10 వేల రూపాయల నగదును వారు విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్‌కు అందజేశారు. ఆనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఉపయోగపడే పనుల కోసం, సర్కార్ బడిపై ఉన్న మమకారంతో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి తమ ఉదారతను చాటుకున్నారన్నారు. ఆనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల బృందం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్కార్ బడిలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఏఐ ల్యాబ్ కంప్యూటర్ ఆధారిత బోధన అందించటం జరుగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని వారికి బడిలో కల్పించే మౌలిక వసతులను వివరించి అవగాహన కల్పించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్ కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి భీమ శంకర్,కాద్రు తమ్మప్ప, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బంగారు తిమ్మప్ప, ఉన్నారు

# ఉత్సాహంగా బడిబాట కార్యక్రమం

మక్తల్ మేజర్ న్యూస్ పట్టణ కేంద్రంలో మారుతి నగర్ లో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగు తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే



లక్ష్యంగా బడిబాట కార్యక్రమం స్థానిక ఎంపీపీయస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి, ఉపాధ్యాయులు పి. బాలరాజు,వివేకానంద పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతుల కల్పన గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు, స్థానిక అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థుల వివరాలు సేకరించారు. అంతేకాకుండా, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో వారిని భవిత కేంద్రాల్లో చేర్పించేందుకు కృషి చేశారు. ఈ ప్రయత్నాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులలో విశ్వాసం పెరిగి, విద్యార్థుల నమోదు గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ బడిబాట కార్యక్రమం ద్వారా సమాజంలో ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతను చాటిచెబుతూ, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావంతో పనిచేస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు కన్య కుమారి తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయ ప్రారంభోత్సవం

అమరచింత, మేజర్ న్యూస్: అమరచింత మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనాన్ని మంగళవారం ఎంపీడీవో చెన్నమ్మ ఆధ్వర్యంలో



ప్రారంభోత్సవం చేశారు. ఇంతకుముందు అద్దె ఇంటిలో 2019 నుంచి ఎంపీడీవో ఆఫీసుగా వినియోగించుకున్నారు. ఇంటి అద్దెను చెల్లించడం లేదని ఆ ఇంటి యజమాని మాటిమాటికి ఆఫీసుకు తాళం వేస్తున్న సంఘటన పాఠకులకు తెలిసిందే. జిల్లా కలెక్టర్, మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా పట్టణంలోని ఉర్దూ పాఠశాల ఆవరణలో పాత గదులకు మరమ్మత్తులు చేసి ఎంపీడీవో ఆఫీసుకు అధికారులు కార్యాలయ ప్రారంభోత్సవాన్ని చేశారు. మండలంలోని ప్రజలందరికీ అనుకూలంగా ఈ కార్యాలయం ఉన్నదని ఎంపీడీవో చెన్నమ్మ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్సై. బి. సురేష్, ఎంపీఓ. నరసింహయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసిలు మహంకాళి విష్ణు, పోసిరి గారి తిరుమలేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్యామ్, తౌఫిక్, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి పదవి పట్ల హర్షం

కోయిలకొండ మేజర్ న్యూస్: నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జనరల్ సెక్రెటరీగా ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ



యువజన అధ్యక్షులు విక్రాంతేజ్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి భవిష్యత్తులో రాజకీయపరంగా ఎన్నో పదవులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధు, శీను తదితరులు పాల్గొన్నారు.

# బుడిబుడి"బడి అడుగులు"అంగన్‌వాడీకి



నవాబుపేట్ మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ విద్యా సంవత్సరం ఈనెల 1వ, తేదీ నుండి ప్రారంభమైంది. బడిబాటలో భాగంగా విద్యార్థులను ప్రీ-ప్రైమరీ పాఠశాలలైన (అంగన్‌వాడీ)అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో 2.5 వయస్సు కలిగిన బాల బాలికలను చేర్చుకుంటున్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో చిన్నారి బాల బాలికలను దాదాపు 15మందిని వారి తల్లులు అంగన్వాడీ కేంద్రాలైన 1,2లలో చంద్రకళ,శశికళ అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి కర్రోళ్ల శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీమ్ రెడ్డి ,గ్రామస్తులు శ్యాంసుందర్ రెడ్డి, తిరుపతయ్య,వెంకటేష్, జంగయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట ఇంటింటి ప్రచారానికి భారీ స్పందన

ఉప్పునుంతల మేజర్ న్యూస్: ఉప్పునుంతల మండల కేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల ప్రధానోపా



-ధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందించడం, 5వ తరగతి గురుకుల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, ఇప్పటివరకు 49 గురుకుల సీట్లు సాధించడం, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, వెంకటేష్ సార్ బాబు ఇదే పాఠశాలలో చదువుతుండటం, %ఖీంఔ% విధానంలో ఎస్సీఈఆర్టీ వారు రూపొందించిన పాఠ్య ప్రణాళికల ఆధారంగా బోధనోపకరణాలతో ఐదు రోజులు అర్థవంతమైన బోధన, ఒక రోజు మదింపు, ప్రతి రోజూ వర్క్ బుక్ అభ్యాసం, అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులపైన ప్రత్యేక శ్రద్ధ, కృత్రిమ మేధా ఆధారంగా విద్యాబోధన, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల, క్విజ్, స్పెల్ బీ కాంపిటీషన్స్, నో బ్యాగ్ డే, ప్రతి నెల ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశాలు, ప్రత్యేక దినోత్సవాల నిర్వహణ, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుంది. ఈ రోజు 20 మంది విద్యార్థులతో ఇప్పటి వరకు మొత్తం 80 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకువచ్చారు. ఈ ప్రచారంలో ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# పిల్లల్ని ప్రభుత్వ బడులకే పంపండి - మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత

జడ్చర్ల మేజర్‌న్యూస్: నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ బడ్లకే తమ పిల్లల్ని పంపించాలని మునిసిపల్ చైర్పర్సన్



కోనేటి పుష్పలత పిలుపునిచ్చారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు సంజీవయ్య కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఎస్సీలకు సముచిత న్యాయం - ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్

గోపాలపేట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్సీలకు సముచిత న్యాయం జరిగిందని రాష్ట్ర మంత్రి మండలి లో నాలుగోవంతు స్థాయి గుర్తింపు ఇదే మొదటి సారి అని వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర కేబినెట్ తాజా విస్తరణతో ఎస్సీ



మంత్రుల సంఖ్య నాలుగు చేరిందని గుర్తు చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చూసిన తెలంగాణలో చూసిన మంత్రి వర్గంలో దళితుల వాటా 26% ఉండడం ఇదే మొదటిసారి అని కాంగ్రెస్ లో సామాజిక న్యాయానికి ఇదే నిదర్శనం అని పార్టీ నేతలు తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి కేబినెట్లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు వైద్య శాఖకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలకమైన స్పీకర్ పదవి గడ్డం ప్రసాద్ కుమార్ కు ఇవ్వడం విశేషం అని వివేక్ వెంకటస్వామి అట్లూరి లక్ష్మణ్ కుమార్ కు చోటు కల్పించినట్లు తెలిపారు రాష్ట్ర మంత్రి మండలి లో ఒకేసారి నలుగురు దళితులు ఉండటం తెలంగాణ చరిత్రలోనే ఇది మొదటిదని ఈ ఘనత సాధించిన కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక గుర్తింపు దక్కుతుందని అన్నారు

# ఘనంగా ఏరువాక అలంకరణ ఏర్పాట్లు చేసిన రైతులు

మదనాపురం మేజర్ న్యూస్: నేడు ఏరువాక పౌర్ణమి పండుగను జరుపుకునేందుకు మండలంలోని రైతులు సన్నద్ధమయ్యారు.వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని భావిస్తూ పలు ఆలయాల్లో మొక్కులు



చెల్లించుకుంటారు. పండగ వాతావరణాన్ని నెలకొల్పేందుకు మదనాపురం మండలంలోని కర్నేన గ్రామంలో పశువులను,ట్రాక్టర్లను ముస్తాబుగా తయారుచేసి పలు పోటీల్లో ఉత్తేజ భరితంగా ఆడేందుకు సిద్ధం చేశారు. రైతులందరూ ఈ ఏడుయినా వారి కోరికలు ఫలించాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

జడ్చర్ల మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జడ్చర్ల పురపాలక పరిధిలోని 17వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మా



ణానికి మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి మంగళవారం మార్కౌట్ ఇచ్చి భూమి పూజ చేశారు. ఈ మేరకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కౌన్సిలర్ చైతన్యగౌడ్, నాయ కులు కోనేటినరసింహులు, శ్యామ్, బజ్జు, కాలనీవాసులు పాల్గొన్నారు. అదే విధంగా పురపాలక పరిధిలోని 22వ వార్డు పాత బజార్ లో వందరోజుల ప్రణాళికలో భాగంగా నేడు 9వ రోజు ఒక చర్యబిఒక మార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు రమేష్, జ్యోతి,మహిళా సంఘం ఆర్పీలు,సభ్యులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ రుచికరమైన భోజనం తయారు చేయాలి - ఎంఈఓ సురేష్.

మల్దకల్ మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు



మంగళవారం మల్దకల్ పాఠశాల సముదాయ పరిధిలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీ లకు మధ్యాహ్న భోజనం అమలు వ్యవహ రించాల్సిన తీరు పై ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ వంట ఏజెన్సీ వారు మధ్యాహ్న భోజన వండే విధానం, ఉపయోగించవలసిన దినుసులు, వండే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు కూలంకషంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం తయారు చేయాలని మండల విద్యాధికారి సురేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల వంట ఏజెన్సీ వారు పాల్గొన్నారు

## ఉచిత బియ్యం పై విస్తృత ప్రచారం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ఇస్తున్న ఉచిత రేషన్ బియ్యం పంపిణీ పై నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.కరోనా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఒక కిలో కలిపి మొత్తం 6 కిలోలు బియ్యం పంపిణీ చేస్తున్నారు. అయితే కేంద్రం ఇస్తున్న 5 కిలోల బియ్యానికి ప్రచారం ఇవ్వకుండా మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నచిన్న విమర్శలు ఉన్నాయి.కాగా ఈ నెలలోనే మూడు నెలల రేషన్ ఒకే సారి ఇస్తుండటంతో. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ కేంద్రం ఇస్తున్న బియ్యం పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రతి రేషన్ షాపు సమీపంలో ప్రధాని నరేంద్రమోడీ ఫోటోతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కేంద్రం ఇస్తున్న 5 కిలోలు రాష్ట్రం ఇస్తున్న ఒక కిలో బియ్యం పై ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతు కేంద్రం పెద్ద ఎత్తున బియ్యం పంపిణీ చేస్తున్న ప్రజలకు తెలియడం లేదని అంతా రాష్ట్రమే పంపిణీ చేస్తున్నదని ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మభ్య పెట్టిందన్నారు.ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే ఈ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రధాని నరేంద్రమోడీ కరోనా కాలం నుంచి ఉచితంగా ఏ ఒక్క పేద మనిషి ఆకలితో అలమటించొద్దని బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు.

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి
### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహబూబ్ నగర్ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహశీల్దార్ ఘన్సిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ముదిరాజ్ యువ నాయకులు కోనం గేరీ జనార్ధన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా నారాయణ పేట ముదిరాజ్ యువ నాయకులు కోనం గేరీ జనార్ధన్ మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నీ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముదిరాజ్ యువ నాయకులు జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో మాకు రాష్ట్రంలో నాయకత్వంలో పార్టీలో సముచిత స్థానం కల్పించి మా నారాయణ పేట జిల్లాకు ఏ ఐ సీసీ లో స్థానం కల్పించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి కి స్థానిక ధన్యవాదాలు తెలిపారు

## కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగం గా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి 17 వరకు రెవెన్యూ సదస్సులలో భాగంగా విగ్నేష్ పూర్ గ్రామంలో తాసిల్దారు ప్రమీల గారు ఆధ్వర్యంలో , మామిళ్లపల్లి గ్రామంలో ఉప తాసిల్దార్ పరుష నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల, డిప్యూటీ తాసిల్దార్ పరుశు నాయక్ , స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజీ మార్గమే రాజ మార్గం అని ఈనెల 14వతేదీన జరుగుతున్న "జాతీయలోక్ అదాలత్"ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు.వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతా యి.ఒకవేళ ఇంతట తో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపో తాయని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీప దగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల14 న నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని కేసులలో ఉన్న టువంటి ప్రతి ఒక్కరూ సద్వినియో గం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## కరంట్ ప్రమాదంతో వ్యక్తి మృతి
### - కుటుంబాని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** ఇంట్లో టైల్స్ వేస్తూ ప్రమాద వశాత్తూ కరెంటు షాక్ తో మరణించిన మేస్త్రి వెంకయ్య కుటుంబాన్ని బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య ప రా మ ర్శిం చా రు . వివరాల్లోకి వెళ్తే... కావేరమ్మ పేట పట్టణానికి చెందిన కొత్తగొల్ల వెంకటయ్య టైల్స్ మెస్త్రిగా పనిచేసుకుంటున్నాడు. గోపులాపూర్ గ్రామనికి చెందిన ఎన్నాం శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో మంగళవారం సాయంత్రం టైల్స్ పని చేస్తుండగా కరంట్షాక్ తగలడంతో బదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మరణించినట్లు వారు తెలపడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మేస్త్రి మరణ వార్త తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆసుపత్రికి చేసుకొని మృతుడి భార్య యశోద. కొడుకు నాగరాజు. కూతురు చిట్టి లను ఓదార్చారు. వెంకటయ్య పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్స్ మహేష్. శ్రీనివాస్ యాదవ్. మేస్త్రి వాద్యాల వెంకటయ్య. గోపి. తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగులో పడి మహిళ మృతి



**లింగాల మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల శివారులోని పెద్దవాగులో వల్లెపు సుజాత(43) పడి మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నంపల్లి గ్రామానికి చెందిన వల్లెపు సుజాత సలేశ్వరం దంపతులకు ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు.కాగా సుజాత భర్త సలేశ్వరం సుమారు పదేళ్ళ క్రితం మృతి చెందాడు. అప్పటినుంచి కూలీ పనులు చేసుకుని తన కొడుకు,ఇద్దరు కూతుళ్లను పోషిస్తూ ఉన్నది. గత 18 నెలల క్రితం తన పెద్ద కూతురు పెళ్లి చేయడానికి బయటి వారి దగ్గర కొంత అప్పు తీసుకొచ్చినది. అట్టి అప్పును ఎలా తీర్చాలి అదేవిధంగా రెండవ కూతురి పెళ్లి ఎలా చేయాలని బాధపడుతూ ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లి లింగాల పెద్దవాగులో పడి మృతి చెందింది.వాగు పరిసర ప్రాంత రైతులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి కొమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.

## కలెక్టర్ను కలిసి-జిల్లా ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లా ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కూడా ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో జరిగే రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని రోడ్డు రవాణా సంస్థ పై ప్రజలకు భద్రత కల్పించుటలో మి పాత్ర చురుకుగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ లెటర్ ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చానని అయన అన్నారు

## లట్టుపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సు
### - 41 ఫిర్యాదుల స్వీకరణ .- తహసిల్దార్ మునరుద్దీన్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లట్టుపల్లి లో మంగళవారం నాడు రైతు వేదిక దగ్గర భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. బిజినపల్లి మండల తాహసిల్దార్ మునరుద్దీన్ రైతుల నుండి 41 ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నచో లట్టుపల్లి గ్రామం లో రైతువేదిక దగ్గర బుధవారం నాడు కూడా అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ ప్రాంత రైతులు భూ సంబంధిత ఫిర్యాదులు స్వయంగా వచ్చి అందజేయాలని దరఖాస్తు తో పాటు సంబంధిత నకలు ధ్రువపత్రాలు జతపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు గోవిందు నాయక్,మాజీ ఎంపిటిసిలు శివలీల ,చంద్ర గౌడ్ ,శ్రీశైలం మాజీ సర్పంచులు వెంకటయ్య ,చందులాల్ , పాండు, శంకర్, శాంతి, కృష్ణ, భారతి, అమర్, శీను నాయక్,భరత్, పిట్యా, భాష రవీందర్ జాంగిర్ తదితరులు ఉన్నారు.

## కొమ్మినేని అరెస్ట్ అక్రమం



**అచ్చంపేట, మేజర్న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడు రేనోజు సాయిబాబు తీవ్రంగా ఖండించారు. విశ్లేషకుడి మాటలను 'సాక్షి' మీడియా ఖండించినప్పటికీ అరెస్ట్ చేశారన్నారు. 70 ఏళ్ల కొమ్మినేనిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి టాక్ షోలు చేసే వారు అనేక అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని.. కొమ్మినేనిపై పెట్టి నట్టు వారందరిపైనా అక్రమ కేసులు పెడతారా అని ఆయన ప్రశ్నించారు. మహిళలను కించపరి చేవిధంగా, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ మాట్లాడకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. లైవ్ షో చర్చలో పాల్గొన్న విశ్లేషకులు చేసే వ్యాఖ్యలను ఎడిట్ చేసే అవకాశం ఉండదన్నారు. ముందుగా రికార్డ్ చేసిన వీడియోలను మాత్రమే ఎడిట్ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలకు సాక్షి మీడియా, కొమ్మినేని శ్రీనివాసరావు క్షమాపణ చెప్పినప్పటికీ కనీసం మందులు తీసుకోనివ్వకుండా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాక్షి కార్యాలయాలపై దాడి చేశారని, ఇలా మీడియా కార్యా లయాలపై రాజకీయ ప్రేరేపిత దాడులు సరైన విధానం కాదన్నారు.

## రెవిన్యూ సదస్సుకు 29దరఖాస్తులు



**నవాబుపేట్ మేజర్న్యూస్:** గ్రామాలలో భూభారతి రెవిన్యూ సదస్సులు తహసిల్దార్, నయాబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మంగళవారం సిద్దోటం గ్రామంలో 15,తీగలపల్లి గ్రామంలో 14దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ సువర్ణ,ఆర్ఐ గాయత్రి,రెవిన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాలి



**గోపాలపేట మేజర్ న్యూస్:** బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త బిజెపి పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని రామాలయం దగ్గర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అట్టడుగు వర్గాలకు ఎలా లాభం చేకూర్చాయని వివరించారు బూతు స్థాయి నుంచి ప్రతి కార్యకర్త కష్టపడి మండల నాయకులను జిల్లా నాయకులను సమన్వయం చేసుకొని పార్టీ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు నూతనంగా ఏర్పడ్డ మండల కార్యవర్గ సభ్యులను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి మల్లికార్జున్ ఏ నారాయణ శ్రీశైలం శివ నాగరాజు సురేష్ గౌడ్ అనురాగ్ దామోదర్ పాల్గొన్నారు

## నాందేడ్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన పొన్నకల్ ముద్దుబిడ్డ



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ కు చెందిన అనన్య రెడ్డి మంగళవారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టడంతో సొంత గ్రామం తో పాటు అడ్డాకుల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 2021 లో ఢిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి 2024 యూపీపీఎస్సీ పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే మూడో ర్యాంకు సాధించి ప్రస్తుతం జాయింట్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా అనన్య రెడ్డికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

## గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలి : ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి సూచనల మేరకు విద్యార్థుల నమోదు కమిటీ సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి. సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలను తల్లిదండ్రులకు చేరవేయాలని సూచించారు. ఇట్టి సమావేశానికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ తిరుమలేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రిజ్వాన,రజిత , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్, బలరాం, జాకీర్ హుస్సేన్, శుభ, జరీనా బేగం, లక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి పొందిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



**గద్వాల మేజర్ న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా మనోపాడ్, శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ల లో పనిచేస్తు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన కె.చెన్నకేశవులు, ఎన్.వెంకప్పలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తన కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి పట్టీలను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపుతో పాటు, వీధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు . ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ సిఐటాటా బాబు పాల్గొన్నారు.

## మల్దకల్ పాఠశాలలో హరిత యోగ




**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాం బ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం ఆయుష్ నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో హరిత యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్ డిపార్ట్మెంట్ మల్దకల్ హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయమ్మ, మండల విద్యాశాఖాధికారి జి. సురేష్ చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్, బలరాం,జాకీర్ హుస్సేన్, యోగ ఇన్స్ట్రక్టర్ కృష్ణ, పంచాయతీ సెక్రటరీ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎస్సి.ఎస్టీలకు అందాల్సిన నిధులు వారికే అందాలి

### - రాష్ట్ర ఎస్ సి. ఎస్ టీ కమిషన్ చైర్మన్ బి వెంకటయ్య





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు, వాటాలు ఖచ్చితంగా వారికే అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో చైర్మన్ సమీక్ష నిర్వహించారు.ఎస్సీ ఎస్టీ చైర్మన్ ఐడిఓసికి చేరుకోగానే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అదనపు కలెక్టర్లు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాలోని ముఖ్యమైన శాఖల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన వాటా దక్కిందా లేదా అనే వివరాలు ఆరా తీసారు. ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం విధిగా నిర్వహించాలని దానికి సంబంధించిన ఒక సంవత్సరము ప్రణాళిక ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. పౌర హక్కుల సమావేశము మొక్కుబడిగా కాకుండా గ్రామము చావడిలో లేదా పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులకు, మీడియా వాళ్లకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. పౌర హక్కుల సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు వాటిని ఏ విధంగా పొందవచ్చు అనే విషయాల పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనితో పాటు ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పకుండా నిర్వహించాలని, లేని పక్షంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద వచ్చే నిధులను ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి మాత్రమే కేటాయించాలని, ఏదైనా శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళిస్తే సంబంధిత అధికారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వనపర్తి జిల్లాలో క్రిమినల్ కేసుల సంఖ్య ఇతర జిల్లాలతో పోల్చుకుంటే చాలా తక్కువ ఉందని, జిల్లా పోలీస్ శాఖ మంచి పనితీరు వల్ల మాత్రమే ఇది సాధ్యమైందని అభినందించారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఉండాలని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలు ఆత్మగౌరవం కొరకు భావోద్వేగంతో ఉంటారని పోలీసు అధికారులు వారితో ఫ్రెండ్లీగా ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీకి సంబంధించిన రెవెన్యూ సమస్యలు చాలా తక్కువగా ఉన్నాయని అందుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను చైర్మన్ అభినందించారు. ప్రభుత్వం ధర భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఎస్సీ ఎస్టీల భూ సమస్యలు అన్ని పరిష్కరించి భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ లకు రావాల్సిన కేటాయింపులు పారదర్శకంగా ఇవ్వాలని సూచించారు. వనపర్తి పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచిస్తానని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ ఎస్టీ సమస్యలు ఏమున్నా సంఘం నాయకులు కమిషన్ దృష్టికీ తీసుకు వస్తే తప్పకుండా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు రావాల్సిన పరిహారం సకాలంలో మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్లలో 1300 ఇళ్లు ఎస్సీ ఎస్టీ లకు కేటాయించినట్లు తెలియజేశారు. ఆయా శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీ లకు కేటాయించాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిబంధనల ప్రకారం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని నల్ల చెరువుకు డా. బి. ఆర్ అంబేద్కర్ చెరువుగా నామకరణం చేయడం జరిగిందని, అక్కడ డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2023 సంవత్సరంలో 19 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అవ్వగా 18 చార్జి షీట్లు ఫైల్ చేయడం జరిగిందన్నారు. 2024 లో ఎస్సీ 32, ఎస్టీ 8 వెరసి 40 కేసులకు గాను 36 ఛార్జీ షీట్ నమోదు చేయడం జరిగిందన్నారు. 2025 లో 7ఎస్సీ, 2 ఎస్టీ వెరసి 9 కేసులు నమోదు అయ్యాయని 5 ఛార్జీ షీట్ చేసి 2 విచారణలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 48 కేసులకు మొదటి దశలో పరిహారంగా 27,20,000 ఇవ్వడం జరిగిందని, రెండవ దశలో 25 కేసులకు రూ.40,00,000 పరిహారం కింద ఇవ్వడం జరిగిందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ లకు అండగా ఉండి న్యాయం చేయడం జరుగుతుందని చైర్మన్ కు తెలియజేశారు. సంఘం నాయకుడు గంధం నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మూడు సంవత్సరాల నుండి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం లేదని, పౌర హక్కుల సమావేశం ఎస్సీ కాలనీల్లో కాకుండా గ్రామ చాకడిలో నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, కమిషన్ సభ్యులు కె. నీల దేవి, రాంబాబు నాయక్, కే. లక్ష్మీ నారాయణ, జె. శంకర్, ఆర్. ప్రవీణ్, ఈ డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సి. ఐ లు, ఎస్సై లు, తహశీల్దార్లు , విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీల వారికి శిక్షణ శిబిరం వంట చేసే విధానం గురించి వివరించిన జిహెచ్ఎం ప్రతాప్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీల వారికి మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో ముఖ్యంగా మధ్యాహ్న భోజనం ఎలా చేయాలి, మరియు దానికి సంబంధించిన విషయాల గురించి చర్చించడం జరిగింది. ముఖ్యమైన విషయాలు చర్చించిన విషయాలు. ప్రతి పాఠశాలలో వంట శుభ్రంగా చేయాలి. సోమవారం నుండి శనివారం వరకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారము వంటలు చేయాలి. ఎటువంటి బకాయిలు లేకుండా డబ్బులు ప్రభుత్వం చెల్లించడం జరిగింది. అప్పటికప్పుడు ఫ్రెష్ గా ఉండే కూరలు, ఆకుకూరలు ఉండాలి. హెచ్ఎం లకు మరియు వంటవారికి మెనూ ప్రకారం చేయాలని మేం గురించి చదివి వినిపించడం జరిగింది. అలాగే వంట వారికి సంబంధించిన అంశాల గురించి వంటవారిని పాఠశాల వారీగా మీరు ఏమేమి వండుతున్నారు, రోజువారిగా వంట ఏజెన్సీలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఎండిఎం మెనూ ప్రతి ఒక్క పాఠశాల గోడలపై ఉండాలని, వాటిని పెయింట్తో రాయించాలని తెలిపారు, ఇప్పుడు వంటకు సంబంధించిన డబ్బులు ప్రభుత్వం వారు గ్రీన్ ఛానల్ ద్వారా ఏజెన్సీల అకౌంట్లోకి వేయబడుతున్నది. కావున మీరు వంటలు సరిగ్గా చేసి ఎటువంటి నీలచారు వంటలు వండకుండా విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినకుండా వంటలు మంచిగా చేయాలని వంట ఏజెన్సీల వారికి చెప్పడం జరిగింది. మధ్యాహ్న భోజనం గురించి ప్రభుత్వం వారు ఇచ్చిన మార్గదర్శకాలను వారికి తెలపడం జరిగింది. అలాగే ప్రస్తుత గణాంకాల ప్రకారం పోషకాల గురించి కూడా మరియు పరిశుభ్రతతో కూడిన భోజనం తయారీ విధానాలను వివరించారు. ప్రతిరోజు ఎండిఎం యాప్ లో విద్యార్థులు నమోదు చేయాలని, వంటగది కం కిచెన్ స్టోరేజ్ నిర్మాణాలకు ప్రభుత్వం అందిస్తున్న వాటి గురించి కూడా తెలిపారు. ఆర్ బి ఎస్ కే స్కీం కింద విద్యార్థుల యొక్క ఆరోగ్య పరీక్షలు గురించి కూడా వివరించారు. ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు విద్యార్థులకు అందేటట్లు చూడాలని వివిధ నిర్వహణ వ్యవస్థల గురించి ప్రతాపరెడ్డి వివరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల స్థాయిలో ఆహార భద్రత కమిటీని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా మండల స్థాయి కమిటీలను గురించి కూడా వివరించడం జరిగింది. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వివిధ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు సిఆర్పి నర్సింలు పాల్గొనడం జరిగింది.

## వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వానాకాలం పంటలకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు యాజమాన్య చర్యలు ప్రభుత్వ సబ్సిడీలు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త కే సురేష్ కుమార్ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మమ్మలు అవగాహన కల్పించారు కేంద్ర ప్రభుత్వం మే 29 నుండి జూన్ 12 వరకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ భూమి ఆరోగ్యం గురించి సమగ్ర వ్యవసాయ గురించి వివరించారు పచ్చి రొట్ట పంటలైన జీలుగ జనుము వాడుక గురించి ఉద్యాన వ్యవసాయ పంటలలో చేయవలసిన యజమాన్య చర్యలను వివరించారు వరి ఆముదం పల్లి ఆయిల్ ఫామ్ కూరగాయలు మొదలగు పంటల సాగులో నూతన యజమాన్య మెలుకువలను వివరించారు జిల్లా ఉద్యాన అధికారి విజయభాస్కర్ రెడ్డి క్లస్టర్ ఉద్యాన అధికారి పామాయిల్ పంట యజమాన్యం వివిధ ఆర్టికల్చర్ రాయితీ పథకాలు డ్రిప్పు స్ప్రింకర్లు పండ్లతోటల సాగు మాల్చింగ్ పందిరి కూరగాయల సాగును వివరించారు %×ఖీఖీజూ% అధికారి రాజు నానో ఫెర్టిలైజర్స్ ఉపయోగాలను వాడకంలో షిండే మెలకువలను వివరించారు వ్యవసాయ శాఖ సబ్సిడీ గురించి సూచించారు

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు - జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** రైతులు భూమికి సంబంధించిన అనేక సాస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వారి సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. మంగళవారం జడ్చర్ల మండలం మల్లెబోయిన్ పల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ వచ్చాక చాలా మంది రైతులు వారి వారి భూముల విషయంలో నిత్యం రెవెన్యూ కార్యాలయాలకు తిరుగుతున్నారని అన్నారు. ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్ తీసుకు రావడంతో పాటు అందులో గతంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు మార్పులు తీసుకొచ్చిందన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారాని ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకేసారి సమస్యలు పరిష్కరించేందుకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం దాదాపు 30 మంది రైతులు వారి వారి భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్నట్లు తహసిల్దార్ నర్సింగ్ రావు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు, రేపు బాల కార్మికుల గుర్తింపు కోసం తనిఖీలు

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నేడు, రేపు బాలకార్మికులను గుర్తించి పునరావాసం కల్పించేందుకు కార్మిక శాఖ,పోలీస్ సంబంధిత శాఖలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో బాల కార్మికులు,కౌమార దశ బాల కార్మికులపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పోలీస్,కార్మిక శాఖ,బాలల సంరక్షణా అధికారి, ఎన్. జి. ఓ లు ఇతర శాఖలతో టీమ్ లు ఏర్పాటు చేసి బాల కార్మికులను గుర్తించేందుకు తనిఖీలు చేపట్టాలని అన్నారు. ఇందుకు 3 టీమ్ లు ఏర్పాటు చేసి మూడు టీమ్ లు జిల్లాలో 14 సంవత్సరాల లోపు బాల కార్మికులు,14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు ఉన్న కౌమార దశ బాలలు హాట్ స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు. ఫ్యాక్టరీలు,పారిశ్రామిక యూనిట్ లు,ఇటుక బట్టీలు, కోళ్ళ ఫారం లు,హోటళ్ళలో వలస కుటుంబాలకు చెందిన బాల కార్మికులు పని చేస్తారని, సంబంధిత యాజమాన్య వ్యక్తులపై బాల,కౌమార బాల కార్మికుల చట్టం 2016 ననుసరించి వివిధ సెక్షన్ ల ద్వారా చట్ట పరంగా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష,జరిమానా విధించ వచ్చని తెలిపారు బాల కార్మికులను రక్షించి స్టేట్ హోం లో అప్పగించి వారికి కౌన్సిలింగ్ విద్య,వైద్య సదుపాయాలు అందించాలని అన్నారు వలస కుటుంబాలు పని చేస్తున్న ప్రదేశాలలో వారి పిల్లలకు అంగన్ వాడి ల ద్వారా పోషకాహారం అందించాలని అన్నారు. 1098 చైల్డ్ లైన్ కు కూడా సమాచారం అందించిన అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్, డి.సి.ఆర్.బి.డి.ఎస్ పి రమణ రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్,పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్,డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు ఎన్.జి. ఓ.లు పాల్గొన్నారు

## సంకోచిత భావజాలాన్ని వీడనాడి భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములు కండి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణం లోని డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని విమర్శించడం ఆత్మహత్య సదృశ్యమే. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా భారతదేశాన్ని ఎదిగే విధంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం మీ వంటి వలస భావజాల పరాన్న భుక్తులు సహజమే. ఉగ్రవాదం పై పోరాటంలో ట్రంప్ వ్యాఖ్యలపై ఇప్పటికే మన విదేశాంగ కార్యదర్శి జై శంకర్ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి వేదికగా అంతర్జాతీయ వేదికలపై స్పష్టంగా తెలిపిన విషయం మీ వంటి వారికి తెలియకపోవడం చూస్తే మీకు మన దేశం పట్ల ఉన్న వ్యతిరేక భావజాలం పరాయికరణ మనస్తత్వం బోధపడుతుంది. మన దేశం ఉగ్రవాదం పై దాడి చేస్తే దాన్ని పాకిస్తాన్ పై యుద్ధమని మాట్లాడి మీ మానసిక అసమాతుల్యతకు చాటుకున్నాయి . బడుగు బలహీన వర్గాలకు గత 11 ఏళ్లలో అభివృద్ధికి బహిరంగ చర్చకు సిద్ధమా? కనీస అవగాహన లేని నీవంటి వారు కేవలం పత్రిక సమావేశాలకి పరిమితమై కేవలం వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం మీ ఉనికిని కాపాడుకోవడం కోసం పరాన్న భుక్తులై జీవిస్తే దేశ ప్రయోజనాలను సౌరభమౌతాన్ని ఎవరికో పణంగా పెట్టే వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు.పార్టీ సమావేశాల పేరిట కలెక్షన్లు వసూలు చేసి పబ్బం గడుపుకునే వారు భారతదేశ సౌర సార్వభౌమత్వం కాపాడే భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్య వేదికలుగా ఉన్న గద్వాల నేతల ఇళ్ళను బంగ్లాలని పడగొట్టాలి మీరు మాట్లాడటం నిజంగా హాస్యాస్పదము చరిత్ర తెలియకుండా ఎక్కడ వస్తే అక్కడ నోటికొచ్చినట్టు మాట్లాడి మీకు కనీసం మీకు ఉండే కనీస గౌరవాన్ని కూడా పోగొట్టుకున్నారు. మీ వంటి మూరు?లు ఇంకా ఈ దేశంలో సిగ్గుచేటు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వేంకటేశ్వర రెడ్డి ,బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు సంజీవ్ భరద్వాజ్ ,జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్,మైనార్టీ మోర్చా నాయకుడు మోహిద్ ఖాన్,పాండు తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు.మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్వాల పట్టణానికి చెందిన జమ్మిచేడు సుంకన్న 32,000/- శేరల్లీవీధి తాహేర బేగం 11,000/- మల్దకల్ మండలం విఠలపురం సబిత 20,000/- కుర్తిర్వాల్ చెరువు తిమ్ములమ్మ 21,500 గద్వాల మండలం చెనుగోనిపల్లి బజారన్న 60,000/- బీరెల్లి సవారమ్మ 33,000/- ధరూర్ మండల గుడ్డెందొడ్డి శివన్న 60,000,/- మహేశ్వరమ్మ 11,500/- ఓబులోనిపల్లి పరుశరాముడు 22,500/- గట్టు మండలం హిందువాసి శంకరమ్మ 37,000/- బింగిదొడ్డి తాండ దయాకర్ నాయక్ 66,000/- మిట్టదొడ్డి సంకటి తిమ్మక్క 14,000/- మొత్తం 13 మంది లబ్దిదారులకు 3,88,500/- మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ. ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సిఎం పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సరిత సూచించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్,వెంకటస్వామి గౌడ్, మహ్మద్ ఇసాక్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పటేల్ శ్రీనివాసులు, గౌస్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్,బాలకృష్ణ నాయుడు,గుడ్డెందొడ్డి నర్సింహులు, ఓబులోనిపల్లి పరుశరాముడు,రవి,రాజారెడ్డి, రాము నాయక్,ఇందువాసి రమేష్,పల్లెన్న,కుర్మన్న ఉన్నారు.

## ఏఐసిసి జనరల్ సెక్రటరిగా ఎన్నిక - ఘనంగా సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామర గిద్ద మండల యూత్ అధ్యక్షులు మంగు శ్రీనివాస్ %చీూఖ×% దామర గిద్ద మండల అధ్యక్షులు రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**మరికల్ మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మరికల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ రైతుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. తహాసిల్దార్, రామకోటి, నాయబ్ తహాసిల్దార్ నేతృత్వంలోని రెండు బృందాలు ఏర్పాటుచేసి రోజూ ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. మాధ్వార్ సదస్సులో ఏ ఏ భూ సమస్యలు ఎక్కువ వచ్చాయని మరికల్ తహాసిల్దార్ రామ్ కోటి ని అడిగి తెలుసుకున్నారు. బల్క్ గా ఏ సమస్య వచ్చిందని అడిగారు. ఎక్కువగా మిస్సింగ్ సర్వే నంబర్లు, పెండింగ్ మోటేషన్, తప్పుడు పేర్ల నమోదు, పూర్తిస్థాయిలో భూమి నమోదు కాకపోవడం లాంటి సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తహాసిల్దార్ తెలిపారు. అయితే అక్కడికక్కడే పరిష్కరించే భూ సమస్యల దరఖాస్తులను క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఇందిరమ్మ ఇండ్లు పత్రాలు పంపిణీ : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో మంగళవారము సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ ఆవరణ యందు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మరికల్, మండల లబ్ధిదారులకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు ఇందిరమ్మ ఇండ్లు,184, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్18 చెక్కుల సీఎం రిలీఫ్ ఫండ్ 08 లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి పేట మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి,ధన్వాడ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నారాయణపేట సీనియర్ నాయకుడు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ తాసిల్దార్ రామకోటి, ఎంపీడీవో కొండన్న, సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విష్ణు సీనియర్ చరణ్ తేజ, పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్, పి రామకృష్ణారెడ్డి, కాటికొండ ఆంజనేయులు, పి రామకృష్ణ, జి గోవర్ధన్, యూత్ ఉపాధ్యక్షులు పెంట మీది సత్తన్న, మాజీ ఎంపిటిసి సీమ గోపాల్, మరికల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, రాకొండ మాజీ ఉపసర్పంచ్, రాజు, నరహరి, మాధవార్ రఘుపతి రరెడ్డి మరికల్, మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు,చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ వీళ్ళ మంజూరు పత్ర లబ్ధిదారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఏదుల మండల కేంద్రానికి చెందిన గుణముని రాములు (40) వ్యవసాయ పొలం దగ్గర చెట్టు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఉన్నాయి మండల కేంద్రానికి చెందిన గొల్ల రాములు భార్య తో డబ్బుల విషయంలో గొడవపడి ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి వ్యవసాయ పొలందగ్గర పెద్ద గుట్ట ఉన్న చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్ట్ మర్డర్ అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు

సూర్య
www.suryaa.com
బుధవారం
11 జూన్ 2025

## జూన్ 30 వరకు జిల్లాలో రేషన్ పంపిణీ

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలోని రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ సన్న బియ్యం జూన్ మాసంలో మూడు నెలలు ఒకేసారి పంపిణీ చేస్తున్నందున గడువు జూన్ 30 వరకు తమకు కేటాయించిన బియ్యంను పొందవచ్చును మరియు లబ్దిదారులు ఎవరు ఆందోళన చెందకుండా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు ఇప్పటికే 558 రేషన్ షాపులకు గాను 425 రేషన్ షాపులకు రేషన్ బియ్యం పంపిణీ చేశామని, ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.

## జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కాలేజీలో కి ఇటీవలే మార్చబడిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి చెందిన వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఐసిటిసి, ఫార్మసీ, రిజిస్ట్రేషన్ విభాగాలను చూశారు. రిజిస్ట్రేషన్ వద్ద పేర్ల నమోదు రోగులు అధికంగా ఉండడం చూసి రోజుకు ఎంతమంది ఓపి, ఐపి పేషెంట్లు ఉంటున్నారని అక్కడి కంప్యూటర్ ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 1 నుంచి జిల్లా ఆస్పత్రి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటి వరకు 2 వేలకు పైగా వైద్య సేవలు పొందినట్లు ఆపరేటర్లు కంప్యూటర్ ద్వారా రోజుల సంఖ్య వివరాలను కలెక్టర్ కు చూపించారు. రోగులు, వారి బంధువులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎక్స్ రే, కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్ విభాగాన్ని ఆమె పరిశీలించారు. వాటితో పాటు ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాన్ని చూశారు. ఇంకా ఏమైనా అవసరమైతే ఇండెంట్ ఇవ్వాలన్నారు. మూడో అంతస్తులో ఉన్న నాలుగు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. చివరగా ఆస్పత్రి వెనుక భాగంలో ఎం సి హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ నిర్మాణం కోసం కొనసాగుతున్న భూమి చదును పనులను, అవతలి వైపు జరుగుతున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

## ఎస్.సి. లా గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధి లో షెడ్యూల్డ్ కులాల న్యాయ శాస్త్ర పట్టభద్రుల నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం లో న్యాయ పరిపాలన లో శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కె.సుదర్శన్ ఒక ప్రకటన లో తెలిపారు. శిక్షణ సమయం లో ప్రతి నెల 3 వేల రూ ల చొప్పున మూడు సంవత్సరాల పాటు ఉపకార వేతనము, పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలు కు మొదటి ఏడాది రూ.50 వేల రూ.లు చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనున్నట్లు తెలిపారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు (8) సీట్లు కేటాయించినట్లు, దరఖాస్తుదారుల తల్లి తండ్రుల వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలని, అర్హత ఉన్న అభ్యర్థులు జూన్ 11 నుండి జులై 31 లోపు EPASS https://telanganaepass.cgg.gov.in% దరఖాస్తు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయము, మహబూబ్ నగర్ నందు సంప్రదించ వచ్చని ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు

# మద్దూర్‌లో పట్టపగలే అక్రమ రేషన్ బియ్యం దందా

### - దళారులు జోరుగా రేషన్ బియ్యం దందా
### - అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు





**మద్దూర్: మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ దళారులు పక్కదారి పట్టిస్తున్నారు. నిరుపేదలకు అందవలసిన సన్నబియ్యం దళారులు పక్క రాష్ట్రానికి తరలించి తమ జేబులు నింపుకుంటున్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో మంగళవారం రోజు సివిల్ సప్లై అధికారులు, డిటి లు ఆనంద్ కుమార్, కళప్ప, భాస్కర్, విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్బిఐ పక్కన ఉన్న ఓ షాపు పై దాడులు నిర్వహించి, 26 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్నారు. సుమారు 66 బ్యాగులు, దాని విలువ 93,800/- రూపాయలు ఉంటుందని తెలిపారు. షాపు యజమాని ఎండి.మైముద్ పై కేసు నమోదు చేశామని సివిల్ సప్లై డిటి ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా దళారులు పిడీఎస్ బియ్యం కొనుగోలు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండల పరిధిలో దళారులు పిడిఎస్ బియ్యం దందా పట్టపగలే జోరుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పిడిఎస్ బియ్యం అధికారులు పట్టుకున్న తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి, దళారులను వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## పిల్లలకు పౌష్టికాహారాన్ని సమయానికి అందించడం గొప్ప సేవ

### - మీ చేతులే పిల్లల ఆరోగ్యానికి పునాది - డిఈఓ ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** జిల్లాస్థాయి మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు ఆర్ వి ఎం మీటింగ్ హాల్ లో కెజిబీవి మహబూబ్నగర్ అర్బన్ లలో మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల లలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజన పథకం నిర్వహించాల్సిన పద్ధతులను తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ,ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో రుచికరమైనటువంటి భోజనాన్ని విద్యార్థులకు అందించుటలో పాఠశాల వంట సిబ్బంది మంచిగా పని చేసి విద్యార్థులను భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతంగా తయారు చేయాల్సిందిగా కోరినారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని సమయానికి అందించడం అనేది ఒక గొప్ప సేవ. మీరు వండే ప్రతి వంటకం చిన్నారుల ఆరోగ్యాన్ని, అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది.మీ చేతులే పిల్లల ఆరోగ్యానికి పునాది. మీరు వంట చేసే సమయంలో చూపే శ్రద్ధ, శుభ్రత, ప్రేమ %-% ఇవే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బలమైన భద్రత కవచాలు.మన పనిని చిన్నగా చూడకండి. మీ సేవతోనే ఎన్నో కుటుంబాల్లో వెలుగు నలుగుతుంది. కొంతమంది పిల్లలు ఇంట్లో కూడా సరైన ఆహారం తినలేరు. అలాంటి వారికీ మీరు ఉచితంగా, గౌరవంగా, శుభ్రంగా భోజనం అందించడం అనేది నిజమైన దైవ సేవ.ప్రభుత్వం నుంచి అందుతున్న మార్గదర్శకాలను పాటిస్తూ, ప్రతి రోజు మరింత మెరుగైన సేవ అందించాలని మనం సంకల్పించుకోవాలి. పాఠశాలలో పిల్లల మానసిక స్థితిని, హాజరును కూడా మీరు ప్రభావితం చేస్తారు. ఆరోగ్యంగా ఉండే పిల్లలు, బాగా చదువుతారు. పాఠశాల లోపున ప్రారంభం కాబోతున్న సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విధిగా పాఠశాలలో శానిటైజేషన్ చేసుకోవాలి. ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరయ్యేటట్లుగా గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ సమగ్ర శిక్ష సియంవో బాలు యాదవ్ బైకాని ఏయంఓ దుంకుడు శ్రీనివాస్, బాసిత్ శంకరమ్మ స్టేట్ రిసోర్స్ పర్సన్స్ పి వెంకట చలపతి, నర్సింహులు, మానస, మాధవి, నరేందర్ అనసూయ, సాయమ్మ పాల్గొన్నారు.

## విజయవంతంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో మంగళవారం చేపట్టిన పేద ప్రజలకు ఉచిత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరయ్యారు. లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులందరూ సంతోషంగా ఉన్నారా అని అడగగా వారు సంతోషాన్ని వ్యక్త పరిచారు.అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె బాల్ రెడ్డి,ఎంపీడీఓ,ఎం ఆర్ ఓ,ఎస్ ఐ పి.రాజు ఓబీసీ మండల అధ్యక్షులు శివకుమార్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350